క్లుప్తంగా

19న మడేలేశ్వరస్వామి బోనాలు



మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

జమ్మికుంట: సాంప్రదాయాలకు అనుగుణంగా మడేలేశ్వరస్వామి బోనాల పండుగ జరుపుకుందామని పట్టణ రజక సంఘం అధ్యక్షుడు వరగంటి సదానందం అన్నారు. సోమవారం పట్టణంలో రజకుల దైవం శ్రీ మడేలేశ్వరస్వామి బోనాల పండుగ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 19న రజక కులస్తులు, కుటుంబ సమేతంగా తరలిరావాలని, పట్టణ చౌరస్తా నుంచి బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి స్వామివారికి బోనాలు సమర్పించాలన్నారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాసమల్ల రవికుమార్, బూరుగుపల్లి రాము, కిరణ్, కులస్తులు పాల్గొన్నారు.

వెలిచాలలో గ్రీన్ చాలెంజ్



మొక్కలు నాటుతున్న జయంత్‌రావు

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీ వీర్ల కవిత కుమారుడు జయంత్‌రావు గ్రామస్తులకు సోమవారం 6250 మొక్కలు పంపిణీ చేశారు. తన జన్మదినం పురస్కరించుకొని రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ గ్రీన్ చాలెంజ్‌ను ఆదర్శంగా తీసుకొని గ్రామంలో మొక్కలను నాటారు. చిన్నతనంలో ఇలాంటి కార్యక్రమం చేపట్టడంతో జయంత్‌రావును గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీర్ల సరోజనప్రభాకర్‌రావు, ఉపసర్పంచ్ పూదరి వెంకటేశ్, జిల్లా రైతు బంధుకమిటీ సభ్యులు సంజీవరావు, మాజీ సర్పంచ్ రవీందర్‌రావు పంచాయతీ పాలక వర్గం సభ్యులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



దుస్తులు అందజేస్తున్న గడ్డం నాగరాజు

మానకొండూర్: పారిశుధ్య కార్మికులకు బీజేపీ మానకొండూర్ నియోజవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. బీజేపీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మధ్య ప్రదేశ్ ఇన్‌చార్జి పాల్సాని మురళీధర్‌రావు జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, గడ్డం నాగరాజు మాట్లాడుతూ.. మురళీధర్‌రావు జాతీయవాది, జాతి శ్రేయస్సు కోసం పరితపించేవాడని అన్నారు. కార్యక్రమంలో అప్పని తిరుపతి, మల్లన్న, మల్లన్న, శివారెడ్డి, లక్ష్మణాచారి, మోహన్, శ్రీనివాస్, ప్రదీప్‌యాదవ్, ప్రభాకర్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, దాసరి సంపత్, నరేష్, రవి, అశోక్, బలరాం పాల్గొన్నారు.

ఏళ్లుగా సాగుతున్న పనులు

- రెండేళ్ల క్రితం మొదలు పెట్టిన రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు
- ఎప్పుడు పూర్తి చేస్తారోననే అయోమయంలో ప్రజలు
- అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని డిమాండ్



అసంపూర్తిగా రోడ్డు విస్తరణ పనులు

మానకొండూర్‌రూరల్: మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారోననే అయోమయంలో ప్రజలు ఉన్నారు. మండల కేంద్రం నుంచి జమ్మికుంట వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనుల కోసం రెండేళ్ల క్రితం రూ.1.50 కోట్ల నిధులతో పనులు మొదలుపెట్టారు. జమ్మికుంట వరకు మార్గ మధ్యలో చిన్నకల్వర్టు పనులను అక్కడ అక్కడ వదిలి పెట్టి పనులు సాగదీస్తున్నారని జనం ఆరోపిస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టగానే జనం సంతోషపడ్డారు కానీ రాజకీయాలతో పనులు ముందుకు సాగకపోవడంతో నెలల కొద్ది వేచి చూస్తున్నారు. రోడ్డు మధ్య నుంచి 45 ఫీట్లు వదిలి పెట్టాలని కొందరు 50ఫీట్లు వదిలి పెట్టాలని మరికొందరు, 40 ఫీట్లు ఉండాలని గృహస్తులు, వాణిజ్య సముదాయాల వారు పనులు సాగకుండా చేశారు. తమకు ఉపాధినిచ్చే ఇంటిని కూల్చివేయొద్దని కొందరు ఏకంగా కోర్టును ఆశ్రయించారు. వీటితోపాటు ఇతరత్రా సమస్యలతో పనులు నత్తనడకన సాగుతున్నాయి.

ఇబ్బంది పడుతున్న ప్రజలు

రెండేళ్ల క్రితం చేపట్టిన పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. రోడ్డును తవ్వి వదిలి పెట్టడంతో గుంతలమయంగా తయారైంది. దీంతో రోడ్డుపై ప్రయాణించడానికి జంకుతున్నారు. కొన్నిచోట్ల డ్రైనేజీలను రోడ్డుకు ఎత్తుగా నిర్మించడంతో వృద్ధులు ప్రమాదాలబారిన పడుతున్నారు. ప్రజల సమన్వయ లోపంతో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావడం లేదు. ఉన్నతాధికారులు, నాయకులు స్పందించి రోడ్డు పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



అసంపూర్తిగా పైప్‌లైన్ పనులు

భయమవుతోంది



రోడ్డుపై నడవాలంటే భయమవుతోంది. గుంతలరోడ్డుపై నానా ఇబ్బందులు పడుతున్నాం. త్వరగా రోడ్డుపనులు పూర్తి చేయాలి. ప్రజలు ఇబ్బందులు తీర్చాలి.

– గసిగంటి మల్లికార్జున్, మానకొండూర్

పనులు త్వరగా పూర్తి చేస్తాం

గ్రామస్తుల సమన్వయలోపంతో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు ఆలస్యమయ్యాయి. ప్రస్తుతం త్వరగా పనులు వెంటనే చేపట్టి త్వరలోనే పూర్తి చేస్తాం.

– రాజశేఖర్, ఏఈ, ఆర్‌అండ్‌బీ

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



శంకరపట్నం: సమ్మెలో జీపీ సిబ్బంది

జమ్మికుంట: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె సోమవారానికి 12వ రోజుకు చేరుకుంది. సమ్మెలో పాల్గొన్న కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. పీఆర్‌సీ ప్రకారం వేతనాలు, ప్రమాదబీమా, ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఈఎస్ఐ, పీఎఫ్‌తోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధులు రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి రవీందర్‌రావు, సారయ్య, స్వామి, రమేష్, రాజు, రవి, తిరుపతి, ఉమ, కార్మికులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. వేతనాల పెంపు, ఉద్యోగభద్రత కల్పించాలని జీపీ సిబ్బంది సంఘం జిల్లా అధ్యక్షుడు రాచర్ల మల్లేశం డిమాండ్ చేశారు. గ్రామాల్లో కూలీలతో కార్యదర్శులు పారిశుధ్య పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. మండలంలో కూలీలు చేస్తున్న పనులను కార్మికులు అడ్డుకున్నారు. డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల మద్దతు

హుజూరాబాద్: న్యాయమైన హామీలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మెకు ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలను పెంచాలని కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం 30 శాతం పీఆర్సీ అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి రూ. ఐదు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. సమ్మెలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రుద్రారపు రాంచంద్రం మాదిగ, రేణుకుంట్ల సాగర్ మాదిగ, తునికి వసంత్ మాదిగ, అక్కెనపెల్లి సమ్మయ్య మాదిగ తదితరులు ఉన్నారు.

బూర్గుపల్లిలో కంటివైద్య శిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

గంగాధర: మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో సోమవారం గంగాధర లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ ప్రభాకర్ 37 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ఆపరేషన్లు అవసరమైన వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దూళం కళ్యాణ్, శ్రీరామ్ శ్రావణ్, ఆళ్ల విజయేందర్‌రెడ్డి, గుర్రం బాపురెడ్డి, సిరిమల్ల మేఘరాజు, గుడి అనంతరెడ్డి, పర్రెం లక్ష్మారెడ్డి, సమ్మయ్య, గుండవేణి రాజు తదితరులు పాల్గొన్నారు.

మెస్ చార్జీలు పెంచాలి



హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న రమేశ్

చొప్పదండి: సంక్షేమ హాస్టళ్ల సమస్యలకు నిలయంగా మారాయని, సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేశ్ అన్నారు. పట్టణంలోని సమీకృత సంక్షేమ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం వాచ్‌మెన్, ఇతర పోస్టులు భర్తీ చేయాలని, దోమలు రాకుండా జాలీలు ఏర్పాటు చేయాలని, మెను పాటించాలని, విద్యార్థులకు దుప్పట్లు అందించాలని కోరారు. వెంట మచ్చ క్రాంతి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిస కావొద్దు



శంకరపట్నం: మాట్లాడుతున్న ఏసీపీ జీవన్‌రెడ్డి



చిగురుమామిడి: మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి



గన్నేరువరంలో మాట్లాడుతున్న ఎస్సై నరసింహారావు

శంకరపట్నం: యువత దురలవాట్లు, మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతామని హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి అన్నారు. కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. దొంగతనాలు సీసీ ఫుటేజీల ద్వారా ఛేదిస్తామని, పాత ఇనుప సామానుకు మోటార్‌సైకిళ్లు, వ్యవసాయమోటార్లు దొంగిలించి అమ్ముతున్నారనే సమాచారం ఉందన్నారు. వారిని పట్టుకుని, ఇనుప సామాను దుకాణాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు సిబ్బంది నిరంతరం పని చేస్తున్నారని కితాబిచ్చారు. ప్రమాదాల నివారణ, ఆన్‌లైన్ మోసాలపై బ్లూకోల్ట్స్ పోలీసులు నిత్యం గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సీఐ సంతోష్‌కుమార్, ఇన్‌చార్జి ఎస్సై సురేందర్, ఏఎస్సైలు మల్లారెడ్డి, సుధాకర్, వెంకటేశ్వర్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుళ్లు రామచంద్రం, సిబ్బంది పాల్గొన్నారు.

చిగురుమామిడి: మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని రామంచ గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు సేఫ్టీ రూల్స్ పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ప్రమాదం జరిగితే ఇచ్చిన, నడిపిన వారికి చట్టపరమైన శిక్షలు తప్పవన్నారు. ట్రాక్టర్లు, బొలోరో వాహనాలకు రేడియం స్టిక్లర్లు, వాహనాలకు నంబరు ప్లేట్లు ఉండాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని సూచించారు. సర్పంచ్ మాధవి, ఎస్సై రాజేశ్, ఉపసర్పంచ్ కిషన్‌రెడ్డి, వార్డు సభ్యులు, ట్రాక్టర్ డ్రైవర్లు, యువకులు, పాల్గొన్నారు.

గన్నేరువరం: యువత మత్తుకు బానిస కాకుండా సన్మార్గంలో నడువాలని ఎస్సై నరసింహారావు అన్నారు. మండల కేంద్రంలో యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తలు ఉండాలని, ద్విచక్రవాహనంపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ డ్రైవింగ్ ప్రమాదకరమన్నారు. మూఢనమ్మకాలు నమ్మొద్దని, గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలపై అప్రమత్తంగా ఉంటూ సహకరించాలని తెలిపారు. యువత విద్యతో పాటు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

గుంతలు పూడ్చివేత



రామడుగు: మండల కేంద్రం సమీపంలోని మోతె వాగుపై ఉన్న పాత వంతెనపై భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. దీంతో మాజీ సర్పంచ్ పంజాల జగన్‌మోహన్‌గౌడ్ సిమెంట్, కంకరతో గుంతలను పూడ్చివేశారు. కాగా బ్రిడ్జిపై గుంతలు పూడ్చివేయడంతో వాహనదారులకు కొంతమేర ఉపశమనం కలగనుంది. నూతన బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేసి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న అధికారులను కోరారు. పాత వంతెనపై శాశ్వతంగా గుంతలు పూడ్చాలన్నారు.

అందరికీ అనుకూలంగా ఉండేలా చూడాలి



ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో పందికుంటపల్లి గ్రామస్తులు

రామడుగు: పందికుంటపల్లి గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిర్మించాలని పందికుంటపల్లి గ్రామస్తులు సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రం సమీపాన గతంలోనే పంచాయతీ భవనం కోసం ఐదు గుంటల స్థలం కేటాయించామని ఇప్పుడున్న సర్పంచ్ కుర్మపల్లి గ్రామానికి చెందినవాడు కావడంతో వరదకాలువ వద్ద నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నాడని విన్నవించారు.

శిలాఫలకాల ధ్వంసంపై మాజీ సర్పంచ్ ఆగ్రహం





మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ దేవమ్మ (ఇన్‌సెట్లో) ధ్వంసం చేసిన శిలాఫలకం

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లిలో తమ హయాంలో చేసిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను సర్పంచ్ కోల రమేశ్ ధ్వంసం చేస్తున్నారని మాజీ సర్పంచ్ ఎల్కపల్లి దేవమ్మ ఆరోపించారు. మండల కేంద్రంలో సోమవారం మాట్లాడారు. సర్పంచ్‌గా ఉన్న సమయంలో మిషన్‌కాకతీయ కింద చెరువు అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసి శిలాఫకం పూర్తిగా ధ్వంసం చేశాని, అలాగే స్నానాల గది, రామాలయం వద్ద ప్రభుత్వ నిధులతో పనులు ప్రారంభించడానికి ఏర్పాటు చేసిన శిలాఫలకాలను పగలగొట్టారని ఆరోపించారు. గ్రామ అభివృద్ధిలో ఏ ప్రజాప్రతినిధి అయినా శిలాఫలకాలను ఏర్పాటు చేస్తుంటారని ఇలా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ధ్వంసం చేసిన శిలాఫలకాలను తిరిగి ఏర్పాటు చేయకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీటీసీ వంచ మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎలకపల్లి లచ్చయ్య, మాజీ ఎంపీటీసీ మ్యాన మురళీధర్, నాయకులు శ్రీనివాస్, కొంరయ్య పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు ఘనంగా వీడ్కోలు



సాహితీవేత్తలతో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్

గంగాధర: కరీంనగర్ నుంచి పెద్దపల్లి జిల్లాకు బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్‌కు కరీంనగర్ సాహితీ గౌతమి, సాహితీ సంస్థల ఆధ్వర్యంలో మండలంలోని కురిక్యాల గ్రామ శివారు బొమ్మలమ్మగుట్ట వద్ద సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శ్యాంప్రసాద్‌లాల్ మాట్లాడుతూ.. శతాబ్దాల చరిత్ర కలిగిన బొమ్మలమ్మ గుట్టవద్ద కవులు, సాహితీ వేత్తలతో కలిసి వీడ్కోలు సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో కురిక్యాల సర్పంచ్ నవీన్‌రావు, కొండన్నపల్లి మాజీ సర్పంచ్ రేండ్ల రాజారెడ్డి, బొమ్మలమ్మగుట్ట పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఉప్పు లింగయ్య, సాహితీవేత్తలు కొత్త అనిల్, గాజుల రవీందర్, జీవీ కృష్ణమూర్తి, మచ్చ హరిదాస్, అన్నవరం దేవేందర్, జిల్లాలోని 22 సాహితీ సంస్థల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో అమరులకు నివాళి



హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కారంచేడు అమరులకు సోమవారం కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల రత్నం, ఇల్లందుల సమ్మయ్య, డాక్టర్ తడికమల్ల శేఖర్, రామ్ రాజేశ్వర్, దాట్ల ప్రభాకర్, రుద్రారపు రామచంద్రం, ఇంజం వెంకటస్వామి, వసంత్, సమ్మయ్య, బహుజన నాయకులు వెంకన్న, అమరేందర్, సత్యనారాయణరెడ్డి, కొత్తూరు జీవన్ తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ

గంగాధర: మండలంలోని ఉప్పరమల్యాల గ్రామంలో సోమవారం బహుజన కార్మిక సంఘం గ్రామ కమిటీని మండల శాఖ అధ్యక్షుడు దోమకొండ శ్రీనివాస్ నియమించారు. అధ్యక్షుడిగా విజయ్, ఉపాధ్యక్షులుగా అంజయ్య, గణేష్, దోమకొండ పోచయ్య, దాసరి రాజు, చిలుముల సమ్మయ్య, దాసరి అంజయ్య, కార్యదర్శిగా దోమకొండ నరేష్, కోశాధికారిగా తడకపల్లి ఎల్లయ్య, సంయుక్త కార్యదర్శిగా దోమకొండ అనిల్, గోపాల్, ఆరుగురిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

- **పరామర్శ**

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతిచెందినవారి కుటుంబ సభ్యులను సోమవారం బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు వొడితెల ప్రణవ్ పరామర్శించారు. వెంట జెడ్పీటీసీ బక్కారెడ్డి, ఎంపీటీసీ శిరిష, పీఏసీఎస్ చైర్మన్ సుగుణాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌శంకర్ ఉన్నారు.